# మొక్కజొన్న ధాన్యం కేంద్రాన్ని సందర్శించిన జీవన్ రెడ్డి

**జగిత్యాల జిల్లా ప్రతినిధి – చుక్క గంగారెడ్డి, ( ప్రజా మంటలు) మే 21:**జగిత్యాల జిల్లా రాయికల్ వ్యవసాయ మార్కెట్ లో మొక్కజొన్న ధాన్యంను సెంటర్ ను బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి గురువారం సందర్శించారు. ఆయనతో పాటు మాజీ జడ్పీ వైస్ చైర్మన్ హరిచరన్ రావు, మున్సిపల్ చేర్మెన్ రవి, యువజన నాయకుడు తాటిపర్తి సికె రెడ్డి, వివిధ హోదాలో ఉన్న నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారుమార్కెట్ లో ధాన్యం 40,000 క్వింటాల్ ఉందితూకం వేసినవి 20,000 సంచులు ఉన్నాయని తెలుసుకున్న జీవన్ రెడ్డి మార్కెట్ లో ధాన్యం చూసి అధికారులపై మండి పడ్డారు.సంబంధిత జిల్లా అధికారి రెవెన్యూ కలెక్టర్ తో మార్కుఫెడ్ అధికారులతో ఫోన్ లో మాట్లాడారు.జీవన్ రెడ్డి గారు మాట్లాడుతూ..లారీలు రావడం లేదు రైతులు ఆందోళనలో ఉన్నారనీ మేము రోడ్డు ఎక్కితే రాజకీయం అంటారు కల్లాలలో ధాన్యం అలాగే ఉందని వివరించారు.మాకు సమస్య పరిష్కారం కావాలి లారీలు రోజుకు 4 వస్తేనే కానీ ధాన్యం తూకం కాదన్నారు.జిల్లా మార్కుఫెడ్ అధికారులు కనీసం ఫోన్ కూడా లేపడం లేదన్నారు. లారీలు వచ్చేలా చూడాలని మేజ్ పరిమితి కూడా పెంచుతాం అని మార్క్ ఫెడ్ అధికారులు జీవన్ రెడ్డితో పేర్కొన్నారు.గోదాముల కేటాయింపు లారీల సమస్య తీవ్రంగా ఉందని అధికారులకు తెలిపారుజగిత్యాలలో మార్కెట్ లో వెజ్ & నాన్ వెజ్ మార్కెట్ గోదాములు అందుబాటులో ఉన్నాయి కానీ వాటిని వాడడం లేదన్నారు.మార్కెట్ గోదాములు కాంట్రాక్టరు తన



అవసరాలకు వాడుతున్నారు.గోదాములు ఎక్కడ ఇచ్చిన ధాన్యం రవాణా చేయాలని జీవన్ రెడ్డి సూచించారు.అధికారులు తూకం చేస్తాం, లారీలు తెచ్చి సమస్య పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని జీవన్ రెడ్డితో అధికారులు తెలిపారు.

# వ్యవసాయం పై ప్రత్యేక వార్తా కథనం

దయతో గమనించాలని విజ్ఞప్తి

పొలాలకు పెట్టే నిప్పు -

మన భవిష్యత్తుకే ముప్పు...!

వరి కొయ్యలు కాల్చకండి...!

సేంద్రీయ ఎరువులుగా మార్చండి....!!

చుక్క గంగారెడ్డి, సీనియర్ జర్నలిస్ట్

జగిత్యాల, సెల్ నం.9948133539

రైతుల్లారా.... రైతన్నల్లారా .....

ఆలోచించండి - ఆగం కాకండి.

వరి కొయ్యలకు నిప్పు పెట్టకండి

వాటిని సేంద్రీయ ఎరువులు గా మార్చండి.

పొలాలకు మీరు పెట్టే నిప్పు - మన భవిష్యత్ కే పెద్ద ముప్పు





నేలతల్లి మన ఆకలి తీర్చడానికి రక - రకాల ధాన్యపు రాశులను మనకు ఇస్తుంది. కానీ, ఆ పంట చేతికొచ్చిన తర్వాత క్షణంలోనే మనం అదే నేలతల్లి గుండెపై నిప్పులు పోస్తున్నాం.వరి కోతలు పూర్తి కాగానే సులభంగా పని అయిపోవాలని, శ్రమ తగ్గించుకోవాలని కొందరు చేస్తున్న ఆలోచన నేడు ఊళ్లకు ఊళ్లను ఊపిరాడకుండా చేస్తోంది. అంతే కాకుండా వ్యవసాయానికి కూడా భూమి పనికి రాకుండా నష్టం చేస్తోంది.నాగరికత ముసుగులో మనం చేస్తున్న ఈ తప్పు, పచ్చని ప్రకృతి పాలిట మరణశాసనంగా మారుతోంది.పొలాల్లో రగులుతున్న కొయ్యకాళ్ల మంటలు కేవలం వ్యవసాయ వ్యర్థాలను కాల్చడం లేదు; మన రేపటి శ్వాసను బుగ్గిపాలు చేస్తున్నాయి.సులభంగా పని ముగించుకోవాలనే స్వార్థంతో పెట్టే ఆ నిప్పు, క్షణాల్లో విశ్వరూపం దాల్చుతోంది.గాలివాటంగా దూసుకెళ్తూ పక్కనే ఉన్న చెట్లను, పొదలను, అడవులను చుట్టుముడుతోంది.పచ్చని అడవిని ‘అరణ్యకాష్టం‘గా మారుస్తూ, కంటికి కనిపించని జీవ వైవిధ్యాన్ని బూడిద పాలు చేస్తోంది.ఈ మంటల సెగకు, ఊపిరాడని పొగకు మూగజీవాలు చేస్తున్న ఆక్రందనలు ఎవరికీ వినిపించడం లేదు.అడవి తగల బడుతుంటే గుడ్లగూబలు, పిచ్చుకలు, నెమళ్లు తమ గూళ్లను, గుడ్లను కాపాడుకోలేక ప్రాణాలు విడుస్తున్నాయి.నేలలో ఉంటూ మట్టిని సారవంతం చేసే కోట్లాది సూక్ష్మజీవులు, వానపాములు, ఇతర జీవాలు ఈ అగ్ని కీలల్లో సజీవ దహనమై పోతున్నాయి.తల్లి ప్రకృతి చేస్తున్న ఈ ‘అరణ్యరోధన‘ను మన స్వార్థం విననివ్వడం లేదు.మనం ఏం కోల్పోతున్నామో.... ఒక్క క్షణం ఆలోచిద్దాం.పచ్చని చెట్లు కాలిపోతుంటే గాల్లోకి విషపూరితమైన కార్బన్ మోనాక్సైడ్, పీఎం 2.5 కణాలు చేరుతున్నాయి.అదే గాలిని పీల్చి చిన్న పిల్లలు, వృద్ధులు శ్వాసకోస వ్యాధులతో ఆసుపత్రుల పాలవుతున్నారు.కాలిన మట్టి తన సహజ సారాన్ని కోల్పోయి నిస్సారంగా మారుతోంది.రేపటి తరానికి మనం ఇచ్చేది స్వచ్ఛమైన గాలిని కాదు, కేవలం బూడిదను మాత్రమే!ప్రకృతితో కలిసి జీవించడమే మానవ ధర్మం.కొయ్యకాళ్లను తగలబెట్టే మూర్ఖత్వానికి స్వస్తి పలికి, వాటిని సేంద్రియ ఎరువుగా మార్చే ప్రత్యామ్నాయాల వైపు అడుగులు వేయాలి.పచ్చని పర్యావరణాన్ని కాపాడుకోవడం మన అందరి బాధ్యత.మన చేతులతో మన ఊపిరిని బుగ్గి పాలు చేసుకునే ఈ వినాశనానికి ఇక్కడితోనైనా చరమగీతం పాడుదాం.ప్రకృతిని రక్షించుకుందాం...!మన ఉనికిని కాపాడుకుందాం...!!మన భవిష్యత్ ను మనమే రక్షించుకుందాం...!!!మన భూసారాన్ని పెంచుకుందాం.....!!!!

# ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి

ఆధునిక భారత నిర్మాతకు ఘన నివాళులు

ఆధునిక భారత్ నిర్మాణంలో రాజీవ్ పాత్ర

అనన్యసామాన్యం

**జగిత్యాల జిల్లా ప్రతినిధి, ( ప్రజా మంటలు) మే 21:** భారతదేశ సాంకేతిక విప్లవ పితామహుడు, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు జిల్లా వ్యాప్తంగా గురువారం ఘనంగా జరిగాయి. మే 21, 1991న తమిళనాడులోని శ్రీపెరంబుదూర్‌లో జరిగిన ఆత్మాహుతి దాడిలో రాజీవ్ గాంధీ అమరులైన సంగతి తెలిసిందే. ఆయన స్మృత్యర్థం ఈ రోజును ఉగ్రవాద వ్యతిరేక దినోత్సవంగా పాటిస్తూ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పలు సేవా కార్యక్రమాలను చేపట్టారు. జగిత్యాల జిల్లా కేంద్రం లోని రాజీవ్ రహదారిపై ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. నివాళి కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజంగి నందయ్య, రాష్ట్ర నాయకులు, కౌన్సిలర్లు, పట్టణ నాయకులు తదితరులు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. దేశ ఐక్యత, సమగ్రత కోసం రాజీవ్ గాంధీ చేసిన త్యాగాలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా అధ్యక్షులు గాజంగి నందయ్య మాట్లాడుతూ 1984 లో ఇందిరా గాంధీ హత్య తదనంతరం 41 ఏళ్ల వయస్సులో ప్రధాని పగ్గాలు చేపట్టిన రాజీవ్ గాంధీ నాడు అనేకమంది వ్యతిరేకించినప్పటికీ ప్రపంచం హర్షించే స్థాయికి దేశాన్ని తీసుకెళ్లిన ఘనత తనకే దక్కిందన్నారు. విద్య ద్వారానే అభివృద్ధి జరుగుతుందని రాజీవ్ విద్యా మిషన్ ను ఆంధ్రప్రదేశ్ లో స్థాపించి కేశవ రావ్ ని చైర్మన్ గా నియమించి ఉమ్మడి రాష్ట్రం మీద వారికున్న నిబద్ధతను గుర్తు చేశారు. అలాగే మాజీ ప్రధాని అటల్ బిహారి వాజిపేయి కు రెండు కిడ్నీలు పాడైన నేపథ్యంలో తన ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నది గుర్తించి ఐక్య రాజ్యసమితి సమావేశంకు పంపి మూత్ర పిండాల మార్పిడికి అవకాశం ఇచి అన్ని రకాల వసతులు కల్పించిన మహానేతగా అభివర్ణించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. రాజీవ్ గాంధీ భారతదేశంలో టెలికాం, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగాలకు బలమైన పునాది వేశారని కొనియాడారు. నేడు ఐటీ రంగంలో భారతదేశం ప్రపంచంలోనే అగ్రగామిగా నిలవడానికి ఆనాడే ఆయన చూపిన దార్శనికతే కారణమని గుర్తుచేశారు.



యువతకు 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించడం, పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయడం వంటి విప్లవాత్మక నిర్ణయాలు రాజీవ్ గాంధీకే దక్కుతాయని నేతలు పేర్కొన్నారు. ఈ నాటి కార్యక్రమంలో టిపిసిసి సెక్రటరీ బండ శంకర్, మాజీ మున్సిపల్ చైర్మన్లు నాగభూషణం, పట్టణ అధ్యక్షులు కొత్త మోహన్, సీనియర్ నాయకులు, సమిండ్ల శ్రీనివాస్, ముజీబ్ బాషా, అడువాల లక్ష్మణ్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు భీరం రాజేష్, మహిళా నాయకురాలు పిప్పరి అనిత, మాజీ వైస్ చైర్మన్ మన్సూర్, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న పోలీసులు

గాంధీ ఆసుపత్రిలోని ఆరుగురు

అనాథలు సేఫ్ హోమ్‌కు తరలింపు

**సికింద్రాబాద్, మే 21 ( ప్రజామంటలు):**దిక్కుతోచని స్థితిలో ఉన్న అనాథలకు చిలకలగూడ పోలీసులు, గాంధీ ఆసుపత్రి యాజమాన్యం అండగా నిలిచాయి. గత కొన్ని రోజులుగా గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ, మానసిక స్థితి సరిగ్గా లేక తమను తాము చూసుకోలేని స్థితిలో ఉన్న ఆరుగురు వ్యక్తులను యాప్రాల్‌లోని “సెకండ్ ఛాన్స్ మిషన్ హాస్పిటల్” ఆశ్రయానికి విజయవంతంగా తరలించారు. పోలీసుల సంయుక్త సహకారంతో జరిగిన ఈ ఆపరేషన్ ద్వారా వారికి ఇకపై మెరుగైన సంరక్షణ, వసతి లభించనున్నాయి.ఆశ్రయానికి తరలించబడిన వారిలో ఒక మహిళ కూడా ఉన్నారు. ఆమె పెద్దన్న అనుమతి, సమక్షంలోనే ఆమెను సురక్షితంగా ఆశ్రయానికి చేర్చినట్లు అధికారులు తెలిపారు. అయితే, మిగిలిన ఐదుగురు వ్యక్తులకు సంబంధించిన వివరాలు తెలియాల్సి ఉంది. ఎవరైనా వీరిని గుర్తిస్తే, వారి కుటుంబ సభ్యుల సమాచారం కోసం తక్షణమే చిలకలగూడ పోలీసులను సంప్రదించాల్సిందిగా



చిలకలగూడ డివిజన్ ఏసీపీ కె. శశాంక్ రెడ్డి కోరారు.ఈ కార్యక్రమంలో గాంధీ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎన్. వాణి, డాక్టర్ నవీన్, చిలకలగూడ ఏసీపీ కె. శశాంక్ రెడ్డి, ఎస్.హెచ్.ఓ రామకృష్ణ, సెకండ్ ఛాన్స్ హాస్పిటల్ కోఆర్డినేటర్ మెల్విన్, ఆర్ఎంవో వెంకట్ యాదవ్,హెడ్ కానిస్టేబుల్ పూస శ్రీనివాస్‌తో పాటు పలువురు ఆసుపత్రి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. అనాథలుగా, మానసిక వేదనతో ఉన్నవారికి అండగా నిలవడం మనందరి సామాజిక బాధ్యతని, ప్రజా రక్షణతో పాటు ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాల్లో చిలకలగూడ పోలీస్ శాఖ



ఎల్లప్పుడూ ముందుంటుందని ఏసీపీ శశాంక్ రెడ్డి ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# త్వరితగతిన మిగిలిన ధాన్యం కొనుగోలు చేయాలి

15 రోజుల్లో 100% ధాన్యం కొనుగోలు పూర్తికి ప్రణాళిక

సమీక్ష సమావేశంలో మంత్రి లక్ష్మణ్ కుమార్

**జగిత్యాల జిల్లా ప్రతినిధి – చుక్క గంగారెడ్డి ( ప్రజా మంటలు) మే 21:** రవి సీజన్ లో వరి ధాన్యాన్ని కొనుగోలు జగిత్యాల జిల్లా ఇప్పటి వరకు ఆరవ స్థానంలో నిలిచిందని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. గురువారం జగిత్యాల జిల్లా కలెక్టరేట్ లో ధాన్యం కొనుగోలు పై అధికారులు, రైస్ మిల్లర్లతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో సీజన్ లో ఊహించని విధంగా వరి, మొక్కజొన్న దిగుబడులు వచ్చాయని మంత్రి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు తీసుకువచ్చిన నిబంధనలతో కొనుగోలు ఆలస్యం అయ్యాయని మంత్రి తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నిబంధనలను సడలించి ధాన్యం కొనుగోలు చేయాలని ఆదేశాలు జారీ చేయడంతో గడిచిన 15 రోజులుగా కొనుగోళ్లు ఊపందుకున్నాయని మంత్రి తెలిపారు. జగిత్యాల జిల్లాలో రబీ సీజన్ లో సుమారు ఐదు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడులు వస్తాయని అధికారులు అంచనా వేశారని మంత్రి తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలో 2.62 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు మంత్రి వివరించారు. కొనుగోలు కేంద్రాల్లో మరో 2.40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం



నిల్వ ఉందని అధికారులు అంచనా వేస్తున్నారని రానున్న 15 రోజుల్లో ధాన్యం కొనుగోలు 100% పూర్తి చేయాలని మంత్రి ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలులో ఇప్పటివరకు జిల్లా రైస్ మిల్లర్లు సహకరిస్తున్నారని ధాన్యం కొనుగోలు పూర్తి అయ్యే వరకు మిల్లర్లు ప్రభుత్వానికి సహకరించాలని మంత్రి కోరారు. జగిత్యాల జిల్లాలో వరితో పాటు మొక్కజొన్న అధిక దిగుబడి రావడంతో రెండు పంటల రవాణా కోసం వాహనాల సమస్య ఏర్పడిందని అయినప్పటికీ ప్రత్యేక పోస్టులు ఏర్పాటు చేసి ధాన్యం, మొక్కజొన్నలు రవాణా చేస్తున్నట్లు మంత్రి వివరించారు. రెండు పంటలు అధిక దిగుబడి రావడంతో జిల్లాలో నిల్వ సామర్థ్యం సైతం కష్టంగా ఉందని మంత్రి వివరించారు. రైస్ మిల్లర్లు ధాన్యాన్ని ఆరు బయట నిల్వ చేసే విధంగా ఏర్పాట్లు చేయాలని మంత్రి సూచించారు. రాను 15 రోజుల పాటు అధికారులు సమన్వయంతో పనిచేసి ధాన్యం 100% పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. గతేడాదితో పోలిస్తే నాలుగు రెట్లు ఎక్కువ..గతేడాదితో పోలిస్తే కొనుగోలు నాలుగు రెట్లు పెరిగాయని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొక్కజొన్న అధికంగా దిగుబడి రావడంతో ఆంధ్రప్రదేశ్ రైతుల సైతం తెలంగాణలో పంటను అమ్ముకుంటున్నారని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు. రానున్న 15 రోజులు అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ధాన్యం మొక్కజొన్న కొనుగోలు పూర్తి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. రాష్ట్రంలో ఆరవ స్థానంలో జగిత్యాల జిల్లా..ధాన్యం కొనుగోలులో జగిత్యాల జిల్లా రాష్ట్రంలో ఆరో స్థానంలో నిలిచింది జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు. జిల్లాలో ప్రస్తుతం రైస్ మిల్లర్ల వద్ద మరో లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యం నిలువ చేసే సామర్థ్యం మాత్రమే ఉందని కలెక్టర్ తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో సుమారుగా 2లక్షల 49వేల మెట్రిక్ టన్నుల ధాన్యం నిల్వ ఉన్నట్లు అంచనా వేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. జగిత్యాల జిల్లాలో సేకరించిన ధాన్యాన్ని ముత్యంపేట చక్కర పరిశ్రమ, సిరిసిల్ల అపరాల్ పార్క్, పెద్దపల్లి జిల్లాకు తరలించడానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వివరించారు.

# యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ కు స్థల పరిశీలన



**జగిత్యాల జిల్లా ప్రతినిధి – చుక్క గంగారెడ్డి ( ప్రజా మంటలు) మే 21:** జగిత్యాల జిల్లా చలిగల్ లో ఏర్పాటు చేయనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, కేంద్రీయ విద్యాలయం స్థలాన్ని గురువారం జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, డైరెక్టర్ జనరల్ వాలంతరి అనితతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో విద్యా రంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఈ మేరకు చల్ గల్ లో ఏర్పాటు చేయబోయే పాఠశాల నిర్మాణానికి సంబంధించిన ప్రణాళికలు, విద్యార్థులకు కల్పించాల్సిన మౌలిక వసతులు, భవన నిర్మాణం, రహదారి సౌకర్యాలు తదితర అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే విధంగా అన్ని వసతులతో ఆధునిక పాఠశాల నిర్మాణం చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం యంగ్ ఇంటిగ్రేటెడ్ స్కూల్, కేంద్రీయ విద్యాలయం నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ మేరకు గురువారం స్థల పరిశీలన చేయడం జరిగిందని, చేపట్టనున్న పాఠశాల నిర్మాణానికి అవసరమైన అన్ని సదుపాయాలను సమగ్రంగా ప్రణాళికాబద్ధంగా అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధు సూదన్, జగిత్యాల రూరల్ తహసీల్దార్ హకీమ్, సంబంధిత శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెనువెంటనే మిల్లులకు తరలించాలి

జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్ లత



**జగిత్యాల జిల్లా ప్రతినిధి –** చుక్క గంగారెడ్డి, (ప్రజా మంటలు) మే 21: జగిత్యాల జిల్లా మల్యాల మండల కేంద్రంతో పాటు మానాల గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలు, కొడిమ్యాల మండల కేంద్రంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్ లత గురువారం ఆకస్మికంగా పరిశీలించారు.ఈ సందర్భంగా కేంద్రాలలో జరుగుతున్న ధాన్యం కొనుగోలు ప్రక్రియను ప్రత్యక్షంగా ఆమె పరిశీలించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వేగంగా కొనుగోలు ప్రక్రియను కొనసాగించాలని అధికారులకు సూచించారు. కేంద్రాలలో హమాలీలు తగిన సంఖ్యలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేసి లారీలను ఆలస్యం లేకుండా మిల్లులకు తరలించాలని ఆదేశించారు.అలాగే ట్రక్ షీట్ నమోదు, ట్యాబ్ ఎంట్రీలు వంటి అన్ని డాక్యుమెంటేషన్ పనులను సమయానికి పూర్తి చేయాలన్నారు. ఎలాంటి పెండింగ్ లేకుండా చూడాలని స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాలలో పారదర్శకత పాటించడంతో పాటు రైతులకు సరైన సమాచారం అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ధాన్యం కొనుగోలు సమయంలో తేమ శాతం, నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పరిశీలించాలని, రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఎటువంటి అవకతవకలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్, డిప్యూటీ. తహసీల్దార్, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది, కేంద్రాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యం

దేశ ప్రతిష్ట పెంచుతున్న మోడీపై ఆరోపణలు సిగ్గుచేటు

రాజు మోడీ, అమిత్ షాపై వ్యాఖ్యలను ఖండించిన భారత్ సురక్ష సమితి నేతలు



**జగిత్యాల జిల్లా ప్రతినిధి –** చుక్క గంగారెడ్డి, ( ప్రజా మంటలు) మే 21 : ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఆర్ఎస్ఎస్‌పై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ ఏసీఎస్ రాజు తీవ్రంగా ఖండించారు. రాయ్ బరేలీలో రాహుల్ చేసిన వ్యాఖ్యలు తెలివి తక్కువ తనానికి నిదర్శనమని విమర్శించారు. విద్యానగర్‌లోని స్థానిక కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ పరిస్థితులను పట్టించుకోకుండా ప్రజలను భయాందోళనలకు గురిచేయడం తగదన్నారు.దేశాన్ని కుటుంబంగా భావిస్తూ సేవలందిస్తున్న ప్రధాని మోడీపై నిరాధార ఆరోపణలు చేయడం సరికాదని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా భారత ప్రతిష్టను పెంచుతున్న మోడీకి యునైటెడ్ నేషన్స్‌కు చెందిన ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ “అగ్రికోలా మెడల్” ప్రదానం చేయడం గర్వకారణమన్నారు.కానీ ప్రతిపక్షాలు ఈ విషయాన్ని గుర్తించకపోవడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. రాహుల్ గాంధీ రాజకీయ నిరాశతోనే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు. అంబేద్కర్‌ను ఓడించిన చరిత్ర కాంగ్రెస్‌దేనని, గాంధీ పేరుతోనే రాజకీయాల్లో కొనసాగుతున్నారని విమర్శించారు. సమావేశంలో 22వ వార్డు కౌన్సిలర్ అరవ లక్ష్మి, అక్కినపల్లి కాశీనాథం, సింగం గంగాధర్, చిట్ల గంగాధర్, వేముల పోచమల్లు, తదితరులు పాల్గొన్నారు.


# తెలంగాణ జన సమితిలో భారీ చేరికలు

ప్రో.కోదండరాం సార్ తో పని చేయాలని పార్టీలో చేరాం

బాల్కొండ సీనియర్ రాజకీయ నాయకులు బాస రమేష్ యాదవ్







**హైదరాబాద్ / జగిత్యాల జిల్లా ప్రతినిధి, ( ప్రజా మంటలు) మే 21 :** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకులు బాస రమేష్ యాదవ్ భారీగా తన సహచరులతో గురువారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ జన సమితి పార్టీలో చేరారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వీరితో పాటు బాల్కొండ నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు కూడా పార్టీలో చేరారు.ఈ సందర్భంగా బాస రమేష్ యాదవ్ మాట్లాడుతూ ప్రొఫెసర్ కోదండరాం నాయకత్వంలో పనిచేయడం గొప్ప వరమని భావించి, సగర్వంగా భావిస్తూ తెలంగాణ ఉద్యమ ఆకాంక్షల సాధన, తెలంగాణ పునర్నిర్మాణం కోదండరాం నాయకత్వంలోనే సాధ్యమనే నమ్మకంతో టి.జే.ఎస్ పార్టీలో చేరుతున్నట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ విలువలతో కూడిన రాజకీయం, ప్రజాస్వామ్య పరిరక్షణ, సామాజిక న్యాయం తెలంగాణ జన సమితి ప్రధాన లక్ష్యాలని తెలిపారు. ప్రస్తుతం డబ్బు కేంద్రంగా సాగుతున్న రాజకీయాల మధ్య ప్రజల ఆకాంక్షలనే అజెండాగా చేసుకుని టి.జే.ఎస్ పనిచేస్తోందన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజల పక్షాన నిలబడి ప్రజా సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ జన సమితి నిరంతరం పోరాడుతుందని పేర్కొన్నారు.అనంతరం తెలంగాణ ఉద్యమాల రథ సారధి, ప్రస్తుత ఎమ్మెల్సీ, తెలంగాణ జన సమితి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు ప్రొ .యం.కోదండరామ్ ను గజ మాల వేసి, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టి.జే.ఎస్ పార్టీ రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బైరి రమేష్, జగిత్యాల జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు దార సత్యం, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు దేశపాక శ్రీనివాస్, పటాన్‌చెరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ హనుమంత్ రెడ్డి, విద్యార్థి జన సమితి నాయకులు రవి నాయక్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీకి ఘన నివాళి



**భీమదేవరపల్లి, మే 21( ప్రజా మంటలు):**మాజీ ప్రధాని భారతరత్న రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి సందర్భంగా హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ అంబేద్కర్ కూడలిలో కాంగ్రెస్ శ్రేణులు బుధవారం ఘనంగా నివాళులర్పించాయి.రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. 18 ఏళ్లకే యువతకు ఓటు హక్కు, పంచాయతీరాజ్ వ్యవస్థ పటిష్ఠత, టెలికాం, కంప్యూటర్ రంగాల్లో ఆయన తీసుకొచ్చిన సంస్కరణలు దేశ ప్రగతికి దోహదపడ్డాయని నాయకులు గుర్తుచేశారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

